

## శ్రీ భగవద్రామానుజ సహస్రాబ్ది సందర్భముగా

గుంటూరుజిల్లా, సీతానగరం శ్రీవిజయకీలాద్రి (మణిమండప మార్గము)

## 135 అడుగుల సమతా మూర్తి నిర్మాణము

E-mail : jetsitanagaram@gmail.com, ramanuja.vijayakiladri@gmail.com

Visit us: www.chinnajeeyar.org







Scanned with CamScanner



## విజయకీలాద్రి దివ్య క్షేత్రం

1965వ సంవత్సరంలో శ్రీపెద్ద జీయర్‌స్వామివారు ఇక్కడ వేంచేసి ఉన్న సమయంలో అప్పటి ఆలయ కమిటీ పెద్దలంతా శ్రీపెద్దజీయర్‌స్వామివారిని ఆశ్రయించారు. శ్రీస్వామివారు కూడా ఈ **విజయకీలాద్రి** పర్వతాన్ని చూసి, ఇది చాలా గొప్పదని, దీనిపై భవ్యమైన ఆలయాలను నిర్మాణం చేయాలని సంకల్పించి, శిలామయంగా 350 విశాలమైన మెట్లమార్గం ఏర్పరిచారు. సంకల్పం మంచిదైతే కావాల్సిన వన్నీ వాటికవే సమకూరుతాయి అనడానికి నిదర్శనం విజయకీలాద్రి ఆలయ సముదాయ నిర్మాణం ఇది. శ్రీపెద్ద జీయర్ స్వామివారు 56 ఏళ్ళ క్రితం చేసిన మహాసంకల్పానికి సాకారం.

**గుంటూరు జిల్లా సీతానగరంలో** మన **జెట్, వేద విద్యాలయం** వెనుక భాగంలో కొలువై ఉంది **శ్రీ విజయకీలాద్రి** పర్వతరాజం. కృష్ణా నదీతీరంలో వెలసిన ఈ క్షేత్రం పరమ పావనం స్వయంగా అర్జునుడే తపమాచరించిన అద్రిరాజం, ఇది సకల దేవతా నిలయం. కృష్ణమ్మ తరంగాలు నిత్యం తాకుతూ ప్రవహించే **విజయకీలాద్రి** ప్రాశస్త్యం అమోఘం.

ఈక్షేత్రానికి మూడు వైపులా కృష్ణానదీమతల్లి ప్రవాహం, వాస్తురీత్యా అత్యంత శుభదాయకం, సకల సంపత్ ప్రదము. శ్రీరంగం లాంటి దివ్యక్షేత్రంలో కావేరీ నది ఏ విధంగా మూడు వైపులా ప్రవహిస్తుందో, అదే తరహాలో **విజయకీలాద్రి**కి కూడా మూడు వైపులా కృష్ణమ్మ నదీజలాలు ప్రవహిస్తున్నాయి.

ఈ విజయకీలాద్రి, పవిత్రనగరాజమై భక్తులకు కొంగుబంగారమై వరాలిచ్చే దివ్యదేవతా నిలయమై కొలువుదీరింది.

రండి! సకల సంపదలను అందించే ఆ విజయకీలాద్రిపై విశ్వరూపుడైన భగవంతుణ్ణి కొలుచుకుందాం! భగవద్రామానుజాచార్యుల వేయేళ్ల పండుగకు కానుకలా మనకు ఆచార్యుల వారు అందించిన ఈ సదవకాశాన్ని అందరమూ అందుకుందాం! భావితరాలకు మన సంస్కృతిని అందిద్దాం!

పరమహంస పరివ్రాజకాచార్య **శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి** దివ్య మంగళాశాసనాలతో **క్రేన్ అధినేత శ్రీమాన్ గ్రంధి లక్ష్మీకాంతారావు** దంపతుల నేతృత్వంలో భగవద్బంధువుల సహకారంతో జరిగే బ్రహ్మోత్సవాలకు అందరినీ ఆహ్వానిస్తున్నాం.


వివరములకు
శ్రీ మదుభయవేదాన్తాచార్య పీఠము, సీతానగరం, గుంటూరు జిల్లా.
ఫోన్: 08645 272929 / 272353, 6309609810, 6304513339.



Scanned with CamScanner


## పాంచాహ్నిక ఏకకుండాత్మక తృతీయ బ్రహ్మోత్సవ కార్యక్రమ వివరములు

**తేది 31.01.2020 శుక్రవారము నుండి 04.02.2020 మంగళవారము వరకు**

### నిత్య కార్యక్రమ వివరములు

**ఉదయం 5.30 గం॥ల నుండి మధ్యాహ్నము 12.30 వరకు**

సుప్రభాతసేవ ప్రాతఃకాలారాధన, నివేదన, గోష్ఠి, యాగశాలలో ద్వారతోరణధ్వజకుంభారాధన, వేదవిన్నపములు చతుస్థానార్చన విశేషహోమములు, పంచసూక్త పరివార, ప్రాయశ్చిత్త హోమములు, నివేదన, నిత్యపూర్ణాహుతి, బలిహరణ, శాత్తుముఱై, ప్రసాదగోష్ఠి.

**సాయంత్రం 5గం॥ నుండి 9.30 వరకు**

శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్రపారాయణ, యాగశాలలో ద్వార తోరణ ధ్వజకుంభారాధన, చతుస్థానార్చన విశేషహోమములు, పంచసూక్త, పరివార, ప్రాయశ్చిత్త హోమములు, నివేదన, నిత్యపూర్ణాహుతి, బలిహరణ, శాత్తుముఱై, ప్రసాదగోష్ఠి.

### విశేష కార్యక్రమములు

**30.01.2020 గురువారము**

ఉదయం:- ఉత్సవారంభస్నపనము

సాయంత్రం:- అంకురారోపణ, వైనతేయపటాధివాసము

**31.01.2020 శుక్రవారము**

ఉదయం :- ధ్వజారోహణ, అగ్నిప్రతిష్ఠ, పూర్ణాహుతి

సాయంత్రం:- భేరీపూజ, దేవతాహ్వానము **శేషవాహనసేవ**

**01.02.2020 శనివారము**

ఉదయం :- రథసప్తమి **సూర్యప్రభవాహనసేవ** ఆదిత్యహృదయపారాయణం

సాయంత్రం:- వేలాదిమంది **భక్తులచే విజయకీలాద్రి గిరిపరిక్రమణ**

**02.02.2020 ఆదివారం**

ఉదయం :- కళ్యాణ మహోత్సవం, సాయంత్రం:- **గరుడవాహనసేవ**

**03.02.2020 సోమవారము**

ఉదయం :- **హనుమద్వాహనసేవ** సాయంత్రం:- **చంద్రప్రభ వాహనం**

**04.02.2020 మంగళవారము**

ఉదయం :- అవబృథస్నానము చక్రతీర్థము

సాయంత్రం:- శ్రీ పుష్పయాగం, ద్వాదశారాధన, దేవతోద్వాసన మహాపూర్ణాహుతి, ధ్వజావరోహణం, సప్తావరణ, కుంభప్రోక్షణ.

**05.02.2020 బుధవారము**

ఉదయం :- ఉత్సవాంతస్నపనము, ఋత్విక్సమ్మానము **భీష్మఏకాదశి**

సాయంత్రం:- **శ్రీశ్రీశ్రీ చిన్నజీయరుస్వామి వారిచే సామూహిక శ్రీవిష్ణు సహస్రనామస్తోత్ర పారాయణ**

పై కార్యక్రమములో భగవత్ బంధువులు, ధన, వస్తు రూపములలో కైంకర్యములు సమర్పించి ఆచార్య అనుగ్రహాన్ని పొందగలరు.